ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు “రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
బుధవారం 03 ఏప్రిల్ 2024 పేజీలు 8

## పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### పీ.ఓ, ఏ.పీ.ఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:** ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి మే 13 న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫెలిసిటేషన్ సెంటర్లు, పీ.ఓలు, ఏ.పీ.ఓలకు అందిస్తున్న హ్యాండ్ బుక్, శిక్షణ ఇస్తున్న తీరును పరిశీలించారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ విధులు నిర్వర్తించిన సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదుర్కొన్న పరిస్థితుల మిగతా 2లో..

## అరవింద్, జీవన్ రెడ్డి.. దొందు దొందే ..

# జిల్లా ప్రజలకు చేసింది శూన్యం

వడ్ల నుండి తర్ర వెళ్లడం సహజమే.. వెన్నుపోటు పొడిచే వారెవరో తెలిసిపోయింది.. వడ్లతర్రా లాంటి వ్యక్తులు వెళ్లినంత మాత్రాన పార్టీకి నష్టమేమీ లేదు. యువ రక్తాన్ని తయారు చేస్తాం

నిజామాబాద్ ఎంపీగా గెలిపించండి, జక్రాన్ పల్లి లో ఎయిర్ పోర్ట్ తీసుకువస్తా.. బోధన్ నుండి బీదర్ వరకు డబుల్ లైన్ రైల్వే తీసుకువస్తా

బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఘాటు వాక్యాలు





**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతిఏప్రిల్ 02:** మోపల్ మండలంలోని నర్సింగ్ పల్లి గ్రామంలోని SRS ఫంక్షనల్ గార్డెన్లో మోపాల్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశములో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు,ఎమ్మెల్సీ వి.జి గౌడ్ , జిల్లా యువ నాయకులు జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ గార్ల ఆధ్వర్యంలో అధ్యక్షతన జరిగాయి.. బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో ఎన్నికల సందర్భంగా మోపాల్ మండలం నర్సింగ్ పల్లి గ్రామంలో ఎస్ ఆర్ ఎస్ గార్డెన్లో జరిగిన మోపాల్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... అరవింద్, జీవన్ రెడ్డి.. దొందు దొందే .. నిజామాబాద్ జిల్లా ప్రజలకు చేసింది శూన్యం., కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్సీగా ఉన్న జీవన్ రెడ్డి , ఏ ఒక్కన్నాడైనా మోపాల్ మండల ప్రజల వద్దకు వచ్చి మంచి చెడు అడిగారా, లేదా మిగతా 2లో..

# ఎన్నికల హామీలు నెరవేర్చాలేని బిజెపి ప్రభుత్వం

### కాంగ్రెస్ భవన్ నందు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తా జీవన్ రెడ్డి పత్రిక సమావేశం.



**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 02:** సమావేశంలో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు పాల్గొన్నారు. సంవత్సరానికి రెండు కొంట్ల ఉద్లోగలు ఇస్తామని ఇవ్వలేదు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి అమ్మకానికి పెట్టింది ఎన్డీయే ప్రభుత్వం. నల్ల ధనాన్ని వెలికి తీసి ప్రతి పేదవాడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు ఇస్తామని ఇవ్వలేదు. పెద్ద నొట్ల రద్దుతో కూడా అవినీతి నిర్మూలించాలేదు. పెద్ద నోట్ల రద్దుతో నల్లధనం వైట్ మనిగా మార్చుకునే అవకాశం కల్పించింది. బిజెపి రైతాంగాన్ని ప్రోస్తహించల్సింది పోయి రైతులను దేశ రాజదానిలో రోడ్డున పడేసింది. మద్దతు ధర కల్పించడం ప్రభుత్వం బాధ్యత దానికి చట్టబద్దత కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత. రైతులకు రుణాలు మిగతా 2లో..

## సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభం




**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 02:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈరోజు అనగా తేది 02-04-2024 నుండి నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నందు, లక్ష రూపాయలకు పైనా నష్టపోయిన వ్యక్తి నుండి పిర్యాదు తీసుకొని సైబర్ నేరానికి సంబందించిన కేసులో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగింది. కావున ఎవరైనా పిర్యాదు చేయదలచిన వారు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, నిజామాబాద్, పోలీస్ కమిషనర్ ఆఫీసు ( వెనక భాగంలో ) లో ఫిర్యాదు ఇవ్వగలరు. లక్ష రూపాయలకు దిగువన గల సైబర్ క్రైమ్ కేసులు, మిగతా 2లో..

## పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి



(మొదటిపేజీ తరువాయి..)

గురించి పలువురి నుండి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీ.ఓలు, ఏ.పీ.ఓ లను ఉద్దేశించి కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి క్లుప్తంగా వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. కొందరు పి.ఓ లు శిక్షణ కు రాకుండా అంతా తమకు తెలిసిందేనని అతి విశ్వాసంతో తప్పులు చేస్తారని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు ఈ.వి.ఎం లు తీసుకొని పోలింగ్ డే పూర్తయిన తర్వాత సాయంత్రం కాగానే తిరిగి ఇవ్వవలసిన బాధ్యత పి.ఓ లేదన్నారు. పొలిటికల్ ఏజెంట్ మిమ్ములను ప్రశ్నించే అవకాశం ఉంటుంది. దానికి సమాధానం చెప్పాల్సింది పి.ఓ అధికారి దే పూర్తి బాధ్యత. పోలింగ్ డే రోజు మీరే బాస్ ఎవ్వరికీ బాధ్యత ఉండదని, పోల్ తర్వాత రిపోర్ట్ తయారు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు .

## సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి..)

సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్ల లో ఫిర్యాదు చేయగలరు.
నోట్: సైబర్ క్రైమ్ నకు గురైన వెంటనే 1930 కి కాల్ చేయాలి (లేదా) www.cybercrime.gov.in పోర్టల్ లో పిర్యాదు నమోదు చేయాలి. ఇందులో భాగంగా నేడు మొదటి ఫిర్యాదు రావడం జరిగింది.

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
Police Station : 08462-227433
DSP : 8712665554
CI : 8712665587




## అరవింద్, జీవన్ రెడ్డి.. దొందు దొందే ..

# జిల్లా ప్రజలకు చేసింది శూన్యం

(మొదటిపేజీ తరువాయి..)

మన నిజాంబాద్ రూరల్ కాంసెన్సీ లో ఏ ఒక్క గ్రామానికి అయినా ఒక్క రూపాయి అయినా ఇచ్చారా,.. ఇక బిజెపి పార్టీకి వస్తే గెలిచి ఐదు సంవత్సరాలు అవుతుంది, ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఎక్కడ, జిల్లా ప్రజలకు అరవిందు ఎక్కడుందో చూపించాలి... ఇంట్లో ఇద్దరు ఇద్దరు ఎంపీలు, డి శ్రీనివాస్, అరవింద్ తండ్రి కొడుకులు, ప్రజలకు ఏం చేశారో చెప్పాలి... ఇద్దరు ఉన్నప్పుడే చెయ్యని వారు... ఇప్పుడు ఇలా చేస్తారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.. ఆశీర్వదించండి సేవకుడిగా పనిచేస్తా పార్లమెంట్ సమావేశాలు నడిచినప్పుడు ఢిల్లీకి.. మిగతా రోజులు నిజామాబాద్ జిల్లా ప్రజల వద్దనే ఉంటా... నిజాంబాద్ ఎంపీ గెలిచిన తర్వాత బోధన్ నుండి బీదర్ కు డబుల్ రైల్వే లైన్ వెయ్యడానికి సహకరిస్తాను, అదేవిధంగా జక్రన్ పల్లి మండల్ లో ఎయిర్ పోర్ట్ రావడానికి కృషి చేస్తాను, ఒక్కసారి గెలిపించండి... జిల్లా ప్రజల వద్దని ఉండి పని చేసి చూపిస్తాను అని ఆయన వివరించారు. అసెంబ్లీ ఎలక్షన్లో ప్రజలు దురాశ కు పోయి దుఃఖాన్ని తెచ్చుకున్నారు... కాంగ్రెస్ అబద్ధ ప్రచారాలను నమ్మి మోసపోయారు..లి కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇస్తాను అన్నారు ఎక్కడ... గత కాంగ్రెస్ పాలనలో 200 ఉన్న పింఛన్ ని రెండు 2000 వేల కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని గుర్తు చేశారు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎక్కడ... మూడు పంటలకు ఇస్తానన్న రైతుబంధు ఎక్కడ... 24 గంటల కరెంటు ఎక్కడ... రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ... కాంగ్రెస్ పార్టీ 420 హామీలు.. ప్రజలకు అబద్ధం చెప్పి.. అధికారం ఎక్కారు.. ప్రజలను అరిగోస పెడుతున్నారు.. వడ్లకు అదనంగా 500 బోనాస్ ఇచ్చి వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు ఇంతవరకు లేదు.. రైతులకు కరెంటు లేక బోరుబావులు ఎండిపోయి పంటలు ఎండిపోయి రైతన్నలు హరిగోస పడుతున్నారు, స్థానికంగా ఉన్న ఎంపీ నిజాంబాద్ చేసింది శూన్యం.. ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఐదు సంవత్సరాలు గడిచిపోయింది ఇంకా రాలేదు.. ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు ప్రజలు నిలదీయండి, మా గ్రామానికి రూపాయి అయినా ఇచ్చారని అడగండి, రూపాయి తెచ్చే ముఖం లేదు పనిచేసే ముఖం లేదు సోషల్ మీడియాలో అబద్ధ ప్రచారాలు చేసుకుంటూ కాలమెల్ల తీయడం తప్ప ప్రజలకు చేసింది శూన్యం కావున రాబోయే ఎన్నికల్లో ఎంపీ ఎలక్షన్లో బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్తారని ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ , మాజీ ఎమ్మెల్సీ విజి గంగాధర్ గౌడ్ , జిల్లా యువ నాయకులు జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ , జడ్పిటిసి కమల నరేష్ , మండల అధ్యక్షులు శ్రీనివాస్ , ముత్యాన్న, శ్రీనివాస రావు , వివిధ గ్రామాల నుండి వచ్చిన,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు నెరవేర్చాలేని బిజెపి ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)

మాఫీ చేస్తే సోమరిపోతులు అవుతారని అంటున్న మోడీ ప్రభుత్వం బడ వ్యాపారులకు యన్పియే అకౌంట్ల పేరుతో ఎందుకు రుణాలు మాఫీ చేసిందని ప్రశ్నించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని,ప్రస్తుతం వ్యవసాయ కూలీలకు పని కల్పించేవిదంగ, ఉపాధి హామీ పనిని వ్యవసాయానికి అనుసంధానం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక రూపొందిస్తుంది ఆయన అన్నారు.అదేవిధంగా కేంద్రం లో అధికారంలోకి రాగానే దేశం మొత్తం రైతు రుణాలు మాఫీ చేసేవిందంగ కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక రూపొందిస్తుంది. 2014 లో అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ 105 డాలర్లు వుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పెట్రోల్ను 60 రూపాయలకు ఇచ్చింది,ఇప్పుడు అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ 75 డాలర్లకు పడిపోయిన బిజెపి ప్రభుత్వం పెట్రోల్ ను 110 రూపాయలకు పెంచిందని తద్వారా నిత్యవసర వస్తువుల ధర పెరిగిందని ఆయన అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసిందని, ఎలెక్టోరల్ బాండ్ పేరుతో వేల కోట్ల అవినీతికి పాల్పడిందని, జాతీయ స్థాయిలో మార్పు రావాలని రెండు పర్యాయాలు అధికారంలో వున్న ఎన్డీయే ప్రభుత్వం దేశాన్ని ప్రైవేట్ పరం చేసిందని, రైల్వేలు మరియు రోడ్లు ప్రైవేటీకరణ చేసిందని ఆయన విరుచుకు పడ్డారు. 2001 లో చంద్రబాబు షుగర్ ఫ్యాక్టారిను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మితే,2015 కవిత వున్న చక్కెర ఫ్యాక్టరీలు మూసేయించింది. అరవింద్ పసుపు బోర్డుకు బాండ్ పేపర్ రాసి మోసం చేశాడు. నరేంద్ర మోడీ పసుపు బోర్డుకు జీవో ఇచ్చి అరు నెలలు గడుస్తున్నా ఇప్పుడు వరకు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారో విది విధానాలు తెలియజేయలేదు, పసుపుకూ ధర లేక పసుపు సాగు విస్తీర్ణం తగ్గిందని, కేంద్ర ప్రభుత్వం పసుపుకు మద్దతు ధర ఇవ్వడంలో విఫలం అయిందని ఆయన అన్నారు అధికారంలోకి రాగానే పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారి నేతృత్వంలో బోధన్ మరియు మెట్ పల్లీ షుగర్ ఫ్యాక్టరీలు సందర్శించడం జరిగిందన్నారు.2025 చివరి నాటికి మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలు తెరిపించడం జరుగుతుందని ఆయన అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం బీడీలు చేసే ఆడబిడ్డలకు 2014 కట్ ఆఫ్ డేట్ పెట్టి పింఛం ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కట్ ఆఫ్ డేట్ లేకుండా ప్రతి ఒక్క బీడీలు చేసే ఆడబిడ్డలకు పింఛం అందిస్తుందని ఆయన తెలిపారు. కరీంనగర్ స్మార్ట్ సిటీగా గుర్తింపు పొందిన విధంగా నిజామాబాద్ కూడా స్మార్ట్ సిటీగా గుర్తింపు పొందే విధంగా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని,విద్య వైద్య ఉపాధి పరంగా మెరుగైన వసతులు కల్పించే ముందుకు వెళ్తామని, నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు.విద్యార్థులకు అండగా,ఉద్యోగులకు అండగా, నిరుద్యోగులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్,నగేష్ రెడ్డి, NSUI అధ్యక్షులు వేణు రాజ్,రత్నాకర్, అంతిరెడ్డి రాజారెడ్డి, అవెజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బయటపడ్డ జిల్లా కిసాన్ కేత్ కాంగ్రెస్ అధ్యక్షుడి రాసలీలలు

**20 ఏండ్లుగా తనపై లైంగిక వాంఛ తీర్చుకుంటున్నారని ఓ మహిళ కలెక్టరేట్లో ఫిర్యాదు**

**న్యాయం చేసి ఆదుకోవాలని పినతి..**



**నిజామాబాద్ ఏప్రిల్02:( ప్రజా జ్యోతి)** నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత, జిల్లా కిసాన్ కేత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ముప్పా గంగారెడ్డి రాసలీలలు బహిర్గతమయ్యాయి. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని మోపాల్ మండలం, నర్సింగ్ పల్లి గ్రామానికి చెందిన అనే ఓ బీడీ కార్మికురాలితో గంగారెడ్డి రహస్యంగా 20 సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నాడని బాధితురాలు వాపోయింది. తమకు పుట్టిన కుమారుడిని, సైతం తమకు పుట్టలేదని, గంగారెడ్డి అంటున్నారని తాను డిఎన్ఏ పరీక్షకు కూడా సిద్ధంగా ఉన్నానని చెప్పుకొచ్చింది. తాను గుండె సంబంధిత వ్యాధితో పాటు, అనాఆరోగ్య సమస్యతో బాధపడుతున్నానని, ఈవిషయంలో గంగారెడ్డి కి డబ్బుల కోసం సంప్రదిస్తే, చంపుతానని బేదిరింపులకు పాల్పడుతున్నాడని వాపోయింది. తనకు న్యాయం చేయాలంటూ బాధిత మహిళ తన కుమారుడితో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చింది. కలెక్టరేట్ %ూూ% కి పిర్యాదు చేసింది. 20 సంవత్సరాల క్రితం తనను పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఇప్పటివరకు వివాహం చేసుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, తాను అంత చూసుకుంటానని, బెదిరింపులకు పాల్పడుతున్నాడని బాధితురాలు మీడియా ముందు వాపోయింది. తన కు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటుంది.

***నేను బిజీగా ఉన్నా ఇప్పుడు మాట్లాడను***

మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి రాసలీలలకు పాల్పడుతున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో దిశా ముప్పాగంగారెడ్డిని సంప్రదించగా నేను ఆ విషయం ఇప్పుడు మాట్లాడలేను అని ఎవరికి నేను సంజాయిషీ ఇచ్చుకునే అవసరంలేదని దాట వేసే ప్రయత్నం చేశారు ముప్పగంగారెడ్డి. అయితే ఆ మహిళ ఎవరో తనకు తెలియదని నాకు ఆ మహిళకు ఎలాంటి సంబంధం లేదని చెప్పుకొచ్చారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు....



**రుద్రూర్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోరాదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి గిట్టు బాటు ధర పొందాలని ఆయన సూచించారు. ఏ-రకం ధాన్యం ధర రూ. 2203, బి- రకం ధాన్యం ధర 2183 ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి నారోజి గంగారాం, సొసైటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజీ సోసైటీ ఛైర్మెన్ పత్తి రాము, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, ఏఈఓ శ్రావణి, సొసైటీ సిబ్బంది ఈ. సుదర్శన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి .

## -ముగ్గురికి తీవ్ర గాయాలు -



**నవీపేట ,ప్రజాజ్యోతి , ఏప్రిల్ -2 .**
నవీపేట మండలం జగ్గారావు ఫారం సమీపంలో మంగళవారం ప్రమాద వశాత్తు చెట్టుకు కారు ఢీ కొనడంతో ఒక మహిళ మృతి చెందగా డ్రయివర్ మరోముగ్గురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు . క్షత గాత్రుల సమాచారం ప్రకారం నిజామాబాద్ నగరం లోని కోటగల్లికాలనీకి చెందిన కొందరు మహిళలు మహారాష్ట్ర లోని ధర్మాబాద్ కు కారం కొనుగోలుకై వెళ్లారు . తిరుగుప్రయాణంలో జగ్గారావు ఫారం సమీపంలో వేగంగా వస్తూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పుంచబోయి అదుపు తప్పి రోడ్డు పక్కనకల చెట్టును ఢీకొన్నది . ఈ ప్రమాదంలో డ్రైవర్ పక్కన ముందు సీట్లో కూర్చున్న సులోచన అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా డ్రయివర్ సుదర్శన్ తో పాటు వెనక సీట్లో కూర్చున్న అనిత ,సునీత ,కవిత తీవ్రంగా గాయపడ్డారు ..ప్రమాదాన్ని ప్రత్యక్షంగా చూసిన కొందరు వ్యక్తులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా హుటాహుటిన చేరుకున్న వాటిలో క్షతగాత్రులను , మృతురాలిని జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రికి తరలించారు .



# Aipsu సంఘం నుండి రాష్ట్ర కార్యదర్శి కిరణ్ ను,జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల ను బహిష్కరిస్తున్నాము....

*(RSP జిల్లా కార్యదర్శి యార్లగడ్డ సాయి బాబు )*

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ గా పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి యార్లగడ్డ సాయిబాబు గారు మాట్లాడుతూ నేషనల్ సెక్రెటరీ మరియు ఆర్ఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు ఆదేశానుసారం aipsu రాష్ట్ర మరియు జిల్లా బాధ్యతలలో కొనసాగుతున్న కిరణ్, జ్వాలను సంఘం నుంచి బహిష్కరిస్తున్నామని అన్నారు గతంలో అనేక సంఘాలలో పనిచేసి వలసగా Aipsu సంఘంలో వచ్చి విద్యారంగం సమస్యల పైన పనిచేయకుండా కేవలం వసూలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రైవేట్ విద్యా సంస్థల యజమాన్యాలను బ్లాక్ మెయిల్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తూ సంఘం యొక్క ప్రతిష్టని అభసుపాలు చేస్తున్నారని అన్నారు ఇటువంటి ఫిర్యాదులు గతంలో అనేకసార్లు రావడం జరిగింది ఎన్నిసార్లు మందలించిన వైఖరి మార్చుకోవడం లేదు ఆర్థిక అరచకాలు సృష్టిస్తూ విద్యార్థి సంఘానికి కళంకం తీసుకోవచ్చే విధంగా వ్యవహరించారని జిల్లా పార్టీని గౌరవించకుండా Aipsu రాష్ట్ర అధ్యక్షులుని దూషిస్తూ సంఘంలో చేరిక చెల్లదు అంటూ నిన్న



ప్రెస్ మీట్ పెట్టడం సంఘ నిర్మాణానికి విరుద్ధమైనటువంటి చర్య అని, విద్యార్థి సంఘం అంటే ఎవరైనా చేరవచ్చు వీరి వ్యక్తిగతం కాదు అని అన్నారు గతంలో అనేకమంది విద్యాసంస్థల యజమాన్యాలు వీరి ఆగడాలు భరించలేకపోతున్నామని ఫిర్యాదు చేయడం జరిగింది Aipsu సంఘానికి కిరణ్, జ్వాల లకు ఎటువంటి సంబంధం లేదు Aipsu సంఘం ప్రాథమిక సభ్యత్వం నుండి మరియు పార్టీ సభ్యత్వం కూడా రద్దు చేస్తూ జిల్లా కార్యదర్శి ప్రకటించడం జరిగింది ఒక వేళ ఈ సంఘం పేరుతో డబ్బులు అడిగితే క్రిమినల్ కేసులు పెట్టండి అని అన్నాను దీంతోపాటు విద్య సంస్థల యాజమాన్యాలతో గాని , అధికారులతో గానీ ఎటువంటి ఘర్షణ పడిన లేదా ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా పార్టీకి గాని Aipsu కు ఏటువంటి సంబంధం లేదుఅని అన్నాను దప్రస్తుతం Aipsu జిల్లా బాధ్యతలు బొడ అనిల్ కు ఇస్తు నియమిస్తున్నామని పార్టీగా ప్రకటిస్తునమని అన్నారు

# బోనస్ కోసం పోరుబాట.. రైతు ఉద్యమం చేపడతాం.

## బోనస్ అమలు చేయని పక్షంలో.. 6వ తేదీన నిరసన దీక్షలు చేపడతాం



**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 02:**
అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఉన్న మద్దతు ధరపై క్వింటాల్కు బోనస్ గా అదనంగా రూ . 500/ ఇస్తామని హామీ ఇచ్చారు.. ఇప్పటివరకు దానిపై ఎలాంటి కార్యచరణ లేదు.. దీనిపై జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గారికి వినతి పత్రం అందజేసిన పార్లమెంట్ అభ్యర్థి శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ . మరియు నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా . వీరితోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు , మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్ , నగర మేయర్ నీతు కిరణ్ , జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గౌరవ కెసిఆర్ గారి ఆదేశాల మేరకు.. నేడు ప్రతి జిల్లాలో కొనసాగుతున్న వినతి పత్రంల అందజేత.. దీంతో సందర్భంగా వరికి 500 బోనస్ ఎప్పుడిస్తరు? ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ అమలుకు నోచుకోవడం లేదు. ఓ వైపు యాసంగి ధాన్యం కొనుగోళ్లు మొదలైనా బోనస్‌పై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయడం లేదు. ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ అమలుకు నోచుకోవడం లేదు. ఓ వైపు యాసంగి ధాన్యం కొనుగోళ్లు మొదలైనా బోనస్‌పై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయడం లేదు. ఇప్పటికే తాగునీరు, సాగునీరు, కరువై పంటలు జిల్లాలో 26000 వెయ్యి ఎకరాలు ఎండిపోతుంటే.. కనీసం బోనస్‌తోనైనా ఊరట లభిస్తుందనుకున్న రైతులకు నిరాశే మిగులుతున్నది. ప్రతి ఎకరానికి 25 వేల రూపాయలు చొప్పున ఎండిపోయిన పంటలకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. .ఎండిపోయిన పంటలకు అధికారంలోకి రాగానే ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీపై నోరుమెదపడం లేదు. దీంతో రైతులు రూ. 500 బోనస్, మరియు రైతుబంధు, టైంకు రావలసిన రైతుబంధు నిధులు ఎక్కడ కూడా సరైన సమయంలో అందడం లేదు... నేటి వరకు 5 ఎకరాలు ఉన్న రైతులకే చెల్లించారు, మిగతా వారి పరిస్థితి ఏంటి.. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని దొంగ అబద్ధాలు దొంగ హామీలు ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, వెంటనే మేనిఫెస్టో చెప్పిన ప్రకారం అమలు చేయకపోతే ఈనెల 6 తారీఖున రైతులతో కలిసి ఉద్యమంగా నిరసన దీక్షలు చేపడతాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ . మరియు నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా . జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు , మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్ , నగర మేయర్ నీతు కిరణ్ , జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ , వివిధ మండలం నుండి, జడ్పిటిసిలు, ఎంపీపీలు, రైతు నాయకులు, బీఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# పోతంగల్ మండలంలోని వివిధ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం.



**కోటగిరి, ఏప్రిల్1, ప్రజాజ్యోతి.**
పోతంగల్ మండలంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో పోతంగల్, హెగ్డలి, కల్లూరు, గ్రామాలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు పోతంగల్ గ్రామంలో సహకార సంఘం రైస్ మిల్ ఆవరణలో క్లస్టర్ ఆఫీసర్ రియాజుద్దీన్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రకాంత్, ఏ ఈ ఓ సుప్రియ, ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సహకార సంఘం సీఈవో భరత్ మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి 2203, బి గ్రేడ్ ధాన్యానికి2183, మద్దతు ధర కల్పించడం జరుగుతుందన్నారు రైతులందరూ వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఆయన రైతులను ఉద్దేశించి అన్నారు సహకార సంఘం పరిధిలోని కల్లూరు గ్రామంలో సహకార సంఘం గిడ్డంగి ఆవరణలో ఏ ఈ ఓ గౌస్, హెగ్డోలి ఏ ఈ ఓ శంకర్, వారి ఆధ్వర్యంలో ఆ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారన్నారు ఈ కార్యక్రమంలో రైతులు భూమయ్య, రాములు, మన్సూర్, గోపాల్, సుధాం సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# జన్నేపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నవీపేట ,ప్రజాజ్యోతి , ఏప్రిల్ -2 .**
నవీపేట మండలం బినోల సొసైటీ పరిధి లోని జన్నెపల్లి గ్రామం లో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడ్తూ రైతులు దళారుల వలన మోస పోకుండా ప్రభుత్వమె ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . ప్రస్తుత యాసంగి ధాన్యాన్ని జిల్లాలో సుమారు 6 లక్షల మెట్రిక్ తన్నులు కొనుగొలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు . అందుకు గాను జిల్లాలో 466 ధాన్యం కొనుగొలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో సొసయిటీ సీఇవో రమేశ్ , స్థానిక కాంగ్రెస్ నాయకులు సంజీవ రావు పాల్గొన్నారు ..



## నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుని సన్మానించిన ఆర్మూర్ న్యాయవాదులు




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్,02:** ఇటీవల నిజామాబాద్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన మల్లెపూల జగన్మోహన్ గౌడ్ ను నేడు బార్ అసోసియేషన్ కార్యాలయంలోఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెడ్డు నరసయ్య బృందం శాలువాలు కప్పి  పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయవాదులు అందరు సమిష్టిగా సమస్యల పరిష్కారం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పోడేటి శంకర్ ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి అరుణ్ కోశాధికారి తుమ్మ సురేష్ సంయుక్త కార్యదర్శి సింధుకర్ చరణ్ సుర సురేష్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## " సైబర్ జాగృక్త దివస్ " కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యం చేయాలి: పోలీస్ కమీషనర్ వెల్లడి




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:** సాంకేతిక వినియోగం ఎక్కువ కావడం వల్ల సైబర్ నేరాల సంఖ్య అదే స్థాయిలో పెరిగి పోయిందని, సైబర్ నేరాలకు చెక్ పెట్టడం, ప్రజలకు మరియు సమర్ధవంతంగా సేవలందించడం లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని, సాంకేతిక పద్దతులకు తగ్గట్టుగా దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్నా నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ల యొక్క అవశ్యకత చాలా ఉన్నదని, ఇందు కోసమే పోలీస్ శాఖ ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి 1930 ద్వారా కూడా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయవచ్చని, ప్రధానంగా భాదితులు డబ్బులు పోయిన వెంటనే ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలని, మోసపూరిత లావాదేవీలు జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే వాటిని తక్షణం నిలిపి వేసి సంబంధిత వారి యొక్క ఖాతా ను ఫ్రీజు చేసే విధంగా చూడవచ్చని ,సైబర్ నేరాల కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలను సేకరించి నేరస్థులను గుర్తించడం జరుగుతుందని, వారికి శిక్ష పడేలా చేయడం తద్వారా భాధితులకు న్యాయం చేయడం జరుగుతుంది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ వారి ఆదేశానుసారంగా ఇందుకోసం నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రజలకు అవగాహణ కార్యక్రమాలు ప్రతీ నెల మొదటి బుధవారం నాడు నిర్వహించాలని తెలియజేశారు. ఇందులో భాగంగా తేది: 3-4-2024 నాడు  హోటల్ బుకింగ్ స్కామ్, పెట్టుబడి మోసాలు, ప్రతిరూపణ స్కామ్ మొదలగువాటి గురించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని, ఇందుకోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది.

# వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోండి

***జిల్లా వైద్య శాఖ అధికారి***



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:** భారత వాతావరణ విభాగం అధికారుల సూచన మేరకు రాబోయే రోజుల్లో విపరీతమైన వేడి గాలులు వేడి వాతావరణం నెలకొంటున్న తరుణంలో జిల్లా ప్రజలందరూ అప్రమత్తమై వివిధ పనులు చేసేవారు ముఖ్యంగా ఎండలో పనిచేసే సాధారణ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం సుదర్శనం గారు తెలియజేశారు.

వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు చేయవలసినవిలి

సరిపడా ద్రవాలు తీసుకోవడంలి

మీకు దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు త్రాగండి.

ప్రయాణించేటప్పుడు తాగునీరు తీసుకెళ్లాలి.

ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఉపయోగించాలి మరియు నిమ్మరసం మజ్జిగ పండ్ల రసాలు వంటింట్లో తయారు చేసిన పానీయాలను కొద్దిగా ఉప్పు కలిపి త్రాగాలి.

పుచ్చకాయ కర్బూజా ఆరెంజ్, ద్రాక్ష పైనాపిల్ దోసకాయ ,కొబ్బరి బొండం, వంటి అధిక నీటి పరిమాణం కలిగి ఉన్న సీజనల్ పండ్లు మరియు కూరగాయలను తినాలి.

ధరించండి

సన్నని వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం మంచిది.

మీ తల నేరుగా సూర్యరశ్మికి బహిర్గతమయ్యే సమయంలో గొడుగు టోపీ టవల్ మరియు ఇతర సాంప్రదాయ తలపాగను ఉపయోగించాలి.

ఎండలో బయటకు వెళ్లేటప్పుడు బూట్లు లేదా చెప్పులు ధరించాలి.

అప్రమత్తంగా ఉంటూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండండిలి

బాగా గాలి వెలుతురు మరియు చల్లని ప్రదేశాలలో ఉండాలి.

ప్రత్యక్ష సూర్యకాంతి మరియు వేడి గాలుల బారిన పడకుండా నిరోధించాలి.

బయట మీ కార్యకలాపాలను రోజులోని చల్లని సమయాలకు అంటే ఉదయం మరియు సాయంత్రం వరకు పరిమితం చేయాలి.

తొందరగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నవారులి

కొంతమంది వ్యక్తులు ఇతరుల కన్నా ఎక్కువ ప్రమాదానికి లోనయ్యే అవకాశం ఉంటుంది వారిపట్ల అదనపు జాగ్రత్త వహించాలి.

వారు ముఖ్యంగాలి

శిశువులు మరియు చిన్న పిల్లలు ,గర్భిణీ స్త్రీలు, ఆరుబయట పనిచేసే వ్యక్తులు, మానసిక వ్యాధి ఉన్న వ్యక్తులు, శారీరకంగా అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు, ముఖ్యంగా గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు, చల్లటి వాతావరణం నుండి వేడి వాతావరణం కి వచ్చే వ్యక్తులు, అలాంటి వ్యక్తులు వడగాలుల సమయంలో బయట సందర్శిస్తున్నట్లయితే వారి శరీరాలు వేడికి అలవాటు పడటానికి ఒక వారం సమయం పడుతుంది దీనికోసం పుష్కలంగా నీరు త్రాగాలి వేడి వాతావరణానికి అలవాటు పడటానికి శారీరక కార్యకలాపాలను క్రమంగా పెంచడం ద్వారా ఈ పరిస్థితులకు అలవాటు పడవచ్చు.

ఇతర ముఖ్యమైన జాగ్రత్తలు

ఒంటరిగా నివసించే వ్యక్తులు, వృద్ధులు లేదా అనారోగ్యంతో ఉన్న వ్యక్తులను ప్రతిరోజు పర్యవేక్షించాలి మరియు వారి ఆరోగ్యాన్ని కాపాడాలి.

మీ ఇంటిని చల్లగా ఉంచండి కర్టెన్లు షెటర్లు లేదా చలువ పందిళ్ళను ఉపయోగించండి మరియు రాత్రివేళ కిటికీలను తెరవాలి.

పగటిపూట దిగివ అంతస్తులలో ఉండటానికి ప్రయత్నించాలి.

శరీరాన్ని చల్లపరచడానికి ఫ్యాను తడి బట్టలను ఉపయోగించాలి.

చేయ కూడనివి

ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల మధ్య ఎండలో బయటకు రాకుండా ఉండాలి.

మధ్యాహ్నం బయట ఉన్నప్పుడు శారీరక కష్టంతో కూడిన కార్యకలాపాలకు దూరంగా ఉండాలి.

చెప్పులు లేకుండా బయట వెళ్ళవద్దు.

వేడి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలి వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి వెళ్తురు ఆడటానికి తలుపులు మరియు కిటికీలను తెరవాలి.

ఆల్కహాల్ టీ కాఫీ మరియు కార్బోనేటెడ్ శీతల పానీయాలు లేదా పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను నివారించాలి ఇవి వాస్తవానికి ఎక్కువ శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపునొప్పికి దారి తీయవచ్చు.

అధిక మాంసకృతులు కలిగిన ఆహారాన్ని తినవద్దు మరియు నిల్వాహారాన్ని తినవద్దు.

నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను వదిలివేయవద్దు వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చు.

పని ప్రదేశాల్లో యజమానులు వారి వద్ద పనిచేసే కార్మికుల పట్ల అశ్రద్ధ చేయరాదు.

వడదెబ్బ లక్షణాలు పెద్దలలో

అయోమయం గందరగోళం మరియు ఆందోళన చిరాకు అటాసియా మోర్చా లేదా కోమా.

వేడి ఎరుపు మరియు పొడి చర్మం శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీలు లేదా అంతకంటే ఎక్కువగా మారడం.

తలనొప్పి మైకము మరియు మూర్ఛ.

కండరాల బలహీనత లేదా తిమ్మిరి వికారం మరియు వాంతులు.

హృదయ స్పందన పెరగడం లేదా శ్వాస పెరగడం.

చిన్నపిల్లల్లో వడదెబ్బ లక్షణాలు

ఆకలి లేకపోవడం, విపరీతమైన చిరాకు.

మూత్ర విసర్జన తగ్గడం.

పొడి నోటీసులేష్మం మరియు కన్నీరు గుంతలు పడిన కళ్ళు.

మగత/ మతిస్థిమితం లేకపోవడం ,మూర్ఛ.

ఏదైనా భాగం నుండి రక్తస్రావం.

ఇతర జాగ్రత్తలు మరియు సూచనలు

సహాయం కోసం ఎదురు చూస్తున్నప్పుడు ఆ వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి మార్చాలి.

మీకు వీలైతే వారిని చల్లని ప్రదేశానికి తరలించాలి.

చల్లని నీటితో శరీరాన్ని తుడవాలి.

వ్యక్తికి వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించండి.

మీ దగ్గరలోని ఆశా కార్యకర్తను లేదా ఏఎన్ఎం ను సంప్రదించండి.

మీ మీ దగ్గరలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించండి.

అధిక శరీర ఉష్ణోగ్రత, అపస్మారక స్థితి, గందరగోళం, చెమటలు పెట్టకపోవడం, ఎవరిలోనైనా కనిపిస్తే 108 కి కాల్ చేయండి.

## మండలంలో పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 02 :** రైతులకు మద్దతు ధరను ఇచ్చేందుకే పొగాకు కొనుగోలు  వీఎస్టీ  కంపెనీ కృషి చేయడం జరుగుతుందని వీఎస్టీ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జగన్ అన్నారు. రెంజల్ మండలంలోని కందకుర్తి బోర్గం గ్రామాలలో మంగళవారం పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. డివిజన్ పరిధిలో కోపర్గా హంగార్గా గ్రామాలలో కూడా వీఎస్టీ ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు నాణ్యత మైనటువంటి పొగాకును విక్రయిస్తే వారికి మద్దతు ధర సుమారు 10,500 నుండి ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. రైతుల పక్షాన వీఎస్పీ కంపెనీ ఎల్లప్పుడూ వారి హార్దిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని డివిజన్ ఏరియా మేనేజర్ కృష్ణారావు అన్నారు. తంబాకులో కేఎఫ్సీ రకం నీ కొనుగోలు చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలా సొసైటీ చైర్మన్ ఇమ్రాన్ బేగ్, బయ్యర్ నిర్వాకులు సాయిలు, అల్తాఫ్, రైతులు రమేష్, సాయ రెడ్డి, గంగారం, కుమార్, అఫ్రోజ్, విఎస్టి కంపెనీ నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

## ధాన్యం కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించుకోవాలి

రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 02 : రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని ఐకెపి ఎపిఎం చిన్నయ్య అన్నారు.రెంజల్ మండలంలోని దండిగుట్టలో ఐకెపి ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలకు తీసుకువచ్చి తేమశాతం 17 కు పై ఉండే విధంగా ధాన్యాన్ని తీసుకువచ్చి ఏ గ్రేడ్ రకానికి 2203 రూపాయలు బి, గ్రేడ్ రకానికి 2183 రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. రైతుల ధాన్యాన్ని తప్పనిసరిగా ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి గ్రామ అధ్యక్షురాలు, కార్యదర్శి సూర్యకుమారి, సుచరిత, ఐకెపి సీసీలు భాస్కర్, శివకుమార్, రాజయ్య, శ్యామల సునీత, రైతులు తదితరులు ఉన్నారు.

